**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    ఆదివారం 18 ఆగస్టు 2024    పేజీలు : 4 వెల : 2.00



## వ్యవస్థ మొత్తం విఫలం అయ్యింది...

### బెంగాల్ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్ట్ ఫైర్..




**మన వార్త** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్?పై గురువారం తెల్లవారుజామున దాడి జరిగిందని కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏడు వేల మంది గుమిగూడుతుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించింది. ఆ టైమ్?లో ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎటు పోయిందని నిలదీసింది. నిరసనకారులు గుమిగూడుతున్న విషయం తెలీదని పోలీసులు చెప్పడం నమ్మశక్యంగా లేదని మండిపడింది. జూనియర్ డాక్టర్?పై అత్యాచారం, హత్య జరిగిన క్రైమ్ సీన్ ఎలా ఉందో చెప్పాలని పోలీసులను ఆదేశించింది. క్రైమ్ సీన్ ఫొటోలతో పాటు వీడియో సమర్పించాలని సూచించింది. అక్కడ నెలకొన్న పరిస్థితులపై పోలీసులు, హాస్పిటల్ మేనేజ్?మెంట్ వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ టీఎస్ శివగ్నానవ్?తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.ఇన్వెస్టిగేషన్ ఎంతవరకు వచ్చింది? "ఆర్జీ కార్ హాస్పిటల్?ను మూసివేస్తం. అక్కడున్న వారిని తరలిస్తం. ఇప్పుడు ఆ దవాఖానాలో ఎంత మంది రోగులు ట్రీట్?మెంట్ తీసుకుంటున్నరు? గుంపుగా కొంత మంది పోస్టర్లు పట్టుకుని హాస్పిటల్?లోకి దూసుకెళ్లారు. క్రైమ్ సీన్ కోసం వెతికారు. ఎమర్జెన్సీ వార్డు, నర్సింగ్ స్టేషన్, మెడిసిన్ స్టోర్?ను ధ్వంసం చేశారు. ఇదంతా అక్కడి సీసీ టీవీ కెమెరాల్లో రికార్డ అయ్యింది. అప్పుడు పోలీసులు ఏం చేస్తున్నరు? హాస్పిటల్?పై దాడికి దారి తీసిన ఘటనలన్నింటినీ రికార్డు చేసి ఉంచాలి. కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున.. ఇప్పటి వరకు జరిగిన ఇన్వెస్టిగేషన్?తో పాటు హాస్పిటల్?పై ప్రీ ప్లాన్డ్?గా జరిగిన దాడిపై మధ్యంతర రిపోర్టును వెంటనే కోర్టుకు సబ్మిట్ చేయాలి" అని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. హాస్పిటల్ చుట్టూ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించింది. ఇలాంటి పరిస్థితుల్లో హాస్పిటల్?లో రీ ఇన్నోవేషన్ పనులు చేపట్టడం అవసరమా? అని ప్రభుత్వంపై చీఫ్ జస్టిస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లకు రక్షణ లేకపోతే డ్యూటీ ఎట్ల చేస్తరు?పోలీసుల సమక్షంలోనే హాస్పిటల్?పై దాడి జరిగిందని, ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్లు ఎలా విధులు నిర్వర్తిస్తారని ప్రభుత్వంపై హైకోర్టు మండిపడింది. "డాక్టర్లతో పాటు హాస్పిటల్ సిబ్బందికి రక్షణ కల్పించాలి. లేకపోతే వాళ్లు విధులు నిర్వర్తించరు. ఇంతటి సున్నితమైన అంశంపై నిరసన తెలిపేందుకు ప్రభుత్వం ఎలా అనుమతి ఇచ్చిందో చెప్పాలి. బెంగాల్?లో వేరే చోట ఇలాంటి ఘటనే జరిగితే ఏం చేస్తరు? దాడిలో పోలీసులే గాయపడ్డారు.లా అండ్ ఆర్డర్ ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తున్నది. సొంత సిబ్బందినే కాపాడుకోలేకపోయిన పోలీసులు.. డాక్టర్లను ఏం కాపాడ్తరు?"అని హైకోర్టు నిలదీసింది. ఆస్పత్రిపై దాడి నేపథ్యంలో క్రైమ్?సీన్ ఫొటోలు, వీడియోలు తీసి కోర్టుకు సబ్మిట్ చేయాలని పోలీసులను ఆదేశించింది.డాక్టర్లు, కొలీగ్స్ హస్తం ఉంది: మృతురాలి తల్లిదండ్రులు తమ కూతురుపై అత్యాచారం, హత్యలో హాస్పిటల్?లోని కొందరు కొలీగ్స్ హస్తం ఉందని సీబీఐ అధికారులకు మృతురాలి పేరెంట్స్ చెప్పారు. దీనిపై సీబీఐ అధికారి ఒకరు మాట్లాడారు. 'ఆస్పత్రిలో పనిచేస్తున్న కొంతమంది డాక్టర్లు, తమ కూతురు కొలీగ్స్?పై బాధితురాలి పేరెంట్స్ అనుమానం వ్యక్తం చేశారు. వాళ్లు ఇచ్చిన పేర్ల ఆధారంగా ఎంక్వైరీ చేస్తున్నం. 30 మందిని విచారణకు పిలిచాం. ఇప్పటికే కొందరిని ప్రశ్నించాం. హౌస్ స్టాఫ్?తో పాటు ఘటన జరిగిన రోజు రాత్రి డ్యూటీలో ఉన్న ఇద్దరు పీజీ ట్రైనీలకు సమన్లు జారీ చేశాం' అని సీబీఐ అధికారి తెలిపారు.

## కేదార్‌నాథ్ లో ట్రెక్కింగ్ రూట్‌ను మళ్లీ ఓపెన్..



**మన వార్త** జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్ లో.. ట్రెక్కింగ్ రూట్‌ను మళ్లీ ఓపెన్ చేశారు. 15 రోజుల మూసివేత తర్వాత ఆ మార్గాన్ని రీఓపెన్ చేశారు.జూలై 31వ తేదీ రాత్రి భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడడంతో.. ఆ రూట్‌ను మూసివేశారు. 19 కిలోమీటర్ల మార్గంలో.. సుమారు 29 ప్రదేశాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఆ రూట్‌ను పూర్తిగా శుక్రవారం క్లియర్ ఛేశారు. ట్రెక్కింగ్ దారిని క్లియర్ చేసేందుకు సుమారు 260 మంది కార్మికులు రాత్రీపగలూ పనిచేసినట్లు ఓ అధికారి వెల్లడించారు. ప్రస్తుతం కేదార్‌నాథ్ నడకదారి రూట్లో కొన్ని అవాంతరాలు ఉన్నాయి. అయితే ఆ ప్రదేశాల్లో యాత్రికులకు భద్రతా సిబ్బంది హెల్ప్ చేస్తున్నారు. కొండచరియిలు విరిగిపడిన రోజున కేదార్‌నాథ్‌లో వేలాది మంది యాత్రికులు చిక్కుకుపోయారు. భారతీయ వైమానిక దళం, ప్రైవేటు హెలికాప్టర్లతో సుమారు 11వేల మంది యాత్రికులను రక్షించారు. భీంభలి, లించోలీలో చిక్కుకున్న వారిని ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలు సురక్షితంగా తరలించాయి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## దేశవ్యాప్తంగా ప్రైవేట్ దవాఖానలను బంద్...

–నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి...




మన వార్త కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన ఘటనకు నిరసనగా శనివారం రోజున దేశవ్యాప్తంగా ప్రైవేట్ దవాఖానలను బంద్ నిర్వహించారు .ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 నుంచి 24 గంటలపాటు ఓపీ వైద్యసేవలు నిలిపివేశారు.అత్యవసర వైద్య సేవలు మాత్రమే అందిస్తామని తెలిపారు. తాము చేస్తున్న శాంతియుత బంద్‌కు ప్రజలు, పేషెంట్స్ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.వైద్యుల నిరసన...కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన అమాను ఘటనపై వైద్యులు నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ ప్రభుత్వ దవాఖాన ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. న్యాయం జరిగేంత వరకు ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## చెరువులు, పార్కుల్ని కాపాడుకోవాలి...

### సౌత్ జోనే కాదు.. అంతటా చర్యలు...




హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాద్ మాట్లాడుతూ చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలో రాజీపడేది లేదు. రాజకీయ నేతలు ఎందుకలా మాట్లాడుతున్నారో నాకు తెలియదు. వారి విమర్శలపై స్పందించను. భూముల ధరలు పెరగడంతో భూమాఫియా చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను చెరబడుతోంది. వారి వెనుక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు ఉన్నారు. తమకు నష్టం జరుగుతుందనుకున్నప్పుడు వాళ్లు అలాగే స్పందిస్తారు. రాజకీయాలతో నాకు సంబంధం లేదు. ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తప్పవు" అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఔటర్ వరకు 400కుపైగా చెరువులున్నాయి. వాటిలో మెజారిటీ జలాశయాల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం(ఎఫ్‌టీఎల్)పై ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. కొన్ని చోట్ల కోఆర్డినేట్స్ మారినట్టు తెలుస్తోంది. అందుకే ఎఫ్‌టీఎల్ ఎలా నిర్ధారించాలి? ఎంత విస్తీర్ణంలో ఉన్న చెరువుకు ఎంత బఫర్ జోన్ ఉంటుంది? తెలుసుకునేందుకు రిటైర్డ్ ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, పర్యావరణవేత్తలతో వర్క్‌షాప్ నిర్వహిస్తాం. దశాబ్దాల నాటి శాటిలైట్ చిత్రాలు, గూగుల్ మ్యాపుల ద్వారా వాస్తవాలు తెల్సుకునే ప్రయత్నం చేస్తాం. హైడ్రా ఏర్పాటు దేశంలోనే సరికొత్త చర్చకు దారి తీసింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఈ తరహా ఏజెన్సీ ఏర్పాటుకు డిమాండ్లు వస్తున్నాయి. ఢిల్లీ నుంచి ఓ ప్రొఫెసర్ నాతో మాట్లాడారు. హైడ్రా పనితీరు గురించి ఆరా తీశారు. ఢిల్లీలో ఎక్కువ అక్రమ నిర్మాణాలే ఉన్నాయని.. అక్కడ హైడ్రా లాంటిది కావాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. ఏపీలోని వైజాగ్‌లోనూ ఇదే డిమాండ్ వచ్చిందని ఐపీఎస్ ఆఫీసర్ల వాట్సప్ గ్రూపులో చూశా. ఈ తరహా డిమాండ్లు, పెరుగుతున్న ఫిర్యాదులే.. హైడ్రాపై శ్వాసం పెరిగిందనేందుకు నిదర్శనం.

## క్షమించు తల్లి... కేటీఆర్ సంచలన ట్వీట్...




తన తండ్రిపై దాడిని తట్టుకోలేక బాలిక కుప్పకూలిపోయిన ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. బాలిక మృతికి సంతాపం ప్రకటించారు. 'నిజంగా హృదయవిదారకమే! గూండాలు ఇంట్లోకి ప్రవేశించి ఆమె తండ్రి సోమయ్యపై దాడి చేయడంతో 14 ఏళ్ల పావని గుండె ఆగిపోయింది. ఆమె సహాయం కోసం విలపించింది. తన తండ్రిపై దాడిని చూసి బాధ తట్టుకోలేక పావని కుప్పకూలి చనిపోయింది. ఓ కూతురికి తండ్రిగా, ఒక చిన్న అమ్మాయిని రక్షించడంలో విఫలమైనందుకు బాధగా ఉంది! ఆ కుటుంబానికి, ముఖ్యంగా తండ్రికి ప్రగాఢ సానుభూతి. ప్రభుత్వంపై మరో పెద్ద మచ్చ ఇది. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి అనేందుకు ఈ హృదయ విదారకర ఘటనే ఉదాహరణ. క్షమించండి పావని మేము నిన్ను రక్షించడంలో విఫలం అయినందుకు.' అని పోస్ట్ చేశారు.

## నూతన సి ఐ ని కలిసిన ఎం జె ఎఫ్ కమిటీ సభ్యులు



**హసన్ పర్తి ఆగస్టు17(మనవార్త ప్రతినిధికోడెపాక శ్రీకాంత్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పోలీస్ స్టేషన్ లో నూతన భాద్యతలు చేపట్టిన సి ఐ చేరాలు కు హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం కమిటి సభ్యులు కలసి శాలువాతో సన్మానించి బొకే తో అభినందించారు. వీరిలో గౌరవ అధ్యక్షుడు సింగారపు బాబు కమిటి అధ్యక్షుడు సందెల రాజు, రేనుకుంట్ల దుర్గాప్రసాద్, రామంచ మధుకర్, కొడేపాక శ్రీకాంత్, బొక్కరాజు, ఓదెలు మరియు కమిటి సభ్యులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు.

## వైద్యురాలి దారుణ సంఘటనను నిరసిస్తూ ఐఎంఎ ర్యాలీ




**జహీరాబాద్, ఆగష్టు 17 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** కోల్ కత్తాలో మహిళా పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యురాలు పై అత్యాచారం చేసి, హతమార్చిన సంఘటనను నిరసిస్తూ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ఐఎంఎ పిలుపు మేరకు శనివారం ఉదయం 6 గంటల నుండి, ఆదివారం ఉదయం 6 గంటల వరకు, 24 గంటలు ఓపి సేవలు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వైద్యురాలు పై దారుణానికి పాల్పడి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, వైద్యుల కు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి, జహీరాబాద్ పట్టణ సిఐ శివలింగం ద్వారా డైరెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ పోలీస్ అధికారికి మెమొరాండం ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతారామ రాజు, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శివబాబు, డాక్టర్ బెనజీర్ ఖానం, డాక్టర్ మానసా, డాక్టర్ అలీమొద్దిన్, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ రాహుల్, డాక్టర్ నవల్ కిషోర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎంఎ వినతికి స్పందించిన సిఐ శివలింగం



**జహీరాబాద్, ఆగష్టు 17 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** అనారోగ్య సమస్యలకు రాత్రి, పగలు చికిత్సలు అందిస్తూ, ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్యుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జహీరాబాద్ వైద్యులు సిఐ శివలింగం ద్వారా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ కు మెమొరాండం ను అందించారు. అత్యవసర పరిస్థితుల ఆసుపత్రుల వద్ద పోలీసు సిబ్బందిని మోహరింకాలని, విధ్వంస సంఘటనల్లో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను అందించాలని, వైద్యుల యొక్క కీలక పాత్ర, వారిపై జరిగే హింసాత్మక చర్యల పట్ల, పోలీసు శాఖా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను రక్షించే చట్టాలను కఠినంగా అమలు చేసి, హింసకు పాల్పడేవారిపై వేగవంతమైన చర్యలను తీసుకోవాలని సిఐ కి ఇచ్చిన మెమొరాండం లో వైద్యులు కోరారు. స్పందించిన సిఐ శివలింగం మాట్లాడుతూ వైద్యులు వైద్యసేవలు అందించే క్రమంలో పోలీసుల సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని, ఐఎంఎ ద్వారా కోరుతున్న అదనపు సేవల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సవాళ్లు మాని ప్రజా సంక్షేమం పై దృష్టి పెట్టాలి




**జహీరాబాద్, ఆగష్టు 17 ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ ల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాళ్లు విసరడం మని ప్రజా సంక్షేమం పై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ జహీరాబాద్ ఎస్సిసెల్ అధ్యక్షులు బండి మోహన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు అర్ధరాత్రి దాడి చేయడం సమంజసం కాదని బండి మోహన్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు 6 గ్యారంటీల పైన దృష్టి పెట్టాలని, ప్రతిపక్ష పార్టీలపైన బురదజల్లే చిల్లర పనులు మానుకొవాలని సూచించారు. గత పది సంవత్సరాలుగా హింస సంఘటనలు లేవని, నేడు హింసాత్మక ఘటనలకు సీఎం రేవంత్ రెడ్డి పూనుకుంటున్నారని ఆరోపించారు. విపక్షాలను విమర్శించడం మాని, ప్రజా సంక్షేమం పట్ల దృష్టి పెట్టాలని కోరారు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, తాజా మాజీ సర్పంచ్ జె రవికిరణ్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రాకేష్ సిఎం తీరును విమర్శించిన వారిలో ఉన్నారు.

## వైద్యురాలి పై జరిగిన దుర్ఘటనకు పౌర సమాజం సిగ్గుపడాలి



**జహీరాబాద్, ఆగష్టు 17 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేక పోవడం సభ్య సమాజానికి సిగ్గు చేటని డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. కోల్ కత్తా వైద్యురాలు పై జరిగిన దుర్ఘటనకు నిరసనగా జహీరాబాద్ లో ఐఎంఎ వైద్యులు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ, వైద్యురాలు పై జరిగిన దుర్ఘటనకు పౌర సమాజ సిగ్గుపడాలని, ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజల ప్రాణాలను కాపాడే వృత్తిలో వైద్యులు చేస్తున్న కృషి అత్యున్నతమైనదని అన్నారు. రాత్రి పగలు శ్రమిస్తూ, ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకపోవడం దారుణమని, వైద్యురాలు పై జరిగిన దుర్ఘటనను ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు ఖండించాలని అన్నారు.

## నవ వధువు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన యేర్ల రాజశేఖర్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో శనివారం సిరిమిల్ల విజయ, కీర్తి శేషులు ప్రకాష్ కూతురు శ్రీలత వివాహానికి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు యేర్ల రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి గత ప్రభుత్వ హయంలో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందలేదని, గుంట వ్యవసాయ భూమి కూడా లేని నిరుపేద కుటుంబానికి ఒక డబల్ బెడ్ రూం కూడా బి ఆర్ ఎస్ నాయకులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు,గ్రామంలో నిరుపేదలకు నా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుంది అందులో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీలత వివాహానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో, రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకంలో అదనంగా ఒక తులం బంగారం ఇస్తామన్నారు..



**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి అంతోని:**మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయం లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మార్వో. కార్పొరేటర్లు.స్థానిక నాయకులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్ల ల పెళ్ళికానుకగా ప్రారంభించిన. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషంగా ఉందని ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకంలో అదనంగా ఒక తులం బంగారం ఇస్తామన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తే పేదవారికి మరింత సహాయంగా ఉంటుందని అన్నారు. మొత్తం 51 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్. శాంతి శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకులు రావుల అంజయ్య. బద్దం పరశు రాం రెడ్డి. అనిల్ కిషోర్. మల్లేష్ గౌడ్. వెంకటేశ్ యాదవ్. ఢిల్లీ పరమేష్. లక్ష్మణ్ యాదవ్. చారి. శరణ్ గిరి. సందీప్ రెడ్డి. జావిద్. సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పార్టీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. దిక్కుమాలిన రాజకీయాలు పక్కన పెట్టి ఇచ్చిన హామీలు అమలు చెయ్యండి. నిన్న రాత్రి మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిక్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నికల సమయంలో చెప్పిన మాయ మాటలను నమ్మి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వారిపై మరీ ముఖ్యంగా ఒక శాసనసభ్యుడి క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ నాడు ఇలాంటి సంప్రదాయం కనపడలేదని. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కొత్త పద్ధతులను అలవాటు చేస్తున్నారని. ఇలాంటి దిక్కుమాలిన రాజకీయాలతో యావత్ దేశానికి ఏం సందేశం ఇస్తున్నారని. తెలంగాణ అంటే ఇతర రాష్ట్రాలకు ఉన్న గౌరవాన్ని పోగొడుతున్నారని. ఇలాంటి నీచమైన రాజకీయాలు.. దిక్కుమాలిన రాజకీయాలు... రౌడి రాజకీయాలు పక్కన పెట్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే పని చెయ్యాలని లేదంటే ప్రజలు తరిమి కొట్టే రోజు వస్తుందని... ఇప్పటికే ప్రజలు తీవ్ర వ్యతిరేకం ఉందని ఇప్పటికీ ఇప్పుడు %ఎ% ముఖ్యమంత్రి కానీ మంత్రులు కానీ సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళ్తే కొట్టే పరిస్థితి ఉందని. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఇలాంటి దిక్కుమాలిన పనులు మల్లొక్కసారి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ గుండాలను లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు.

## పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17( మన వార్త) ప్రతినిధి**

నల్గొండ జిల్లా కేంద్రంలో బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్ల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి సమస్యకూ పోరాటం ద్వారానే పరిష్కారం లభిస్తుందని, కార్యకర్తలు పోరాట స్ఫూర్తి తోనే ముందుకు నడవాలని,ధరలు పెరిగితే పోరాటం,కర్మికుని పని వేళలు పెరిగిన పోరాటం,దేశంలో మహిళలకు రక్షణ కరువైనపుడు పోరాటం,పేదవాడికి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, ఉ ండటానికి ఇల్లు,బ్రతకడానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటం, అంతిమంగా కాస్తా ఆలస్యం అయినా పోరాటం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చివరకు పేదవాడి పక్షాన నిలబడేది ఎర్ర జెండా నే నని గుర్తుచేశారు,అందులో ఈ నల్లగొండ జిల్లా పోరాటాలకు ప్రతీక ఈ నెల పై ఫ్లోరైడ్ భదితుల పోరాటం,భూమి కోసం భుక్తి కోసం ఇలా ఎన్నో,పోరాటాలు చేసిన చరిత్ర కమ్యునిస్టు పార్టీ కి ఉందని రాబోయేది కమ్యూనిస్టుల రోజులే ప్రజలు అందరినీ గమనిస్తున్నారు కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటే మన తరుపున పోరాడుతారు అని వారికి అర్థమయింది ఇంకా మీరంతా ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు,ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉ జ్జిని రత్నాకర్ , మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యద్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నర్సింహ,అర్ అంజాచారి, నలపరాజు రామలింగయ్య, గురిజ రామచంద్రం, పబ్బు వీరస్వామి,తీర్పరి వేంకటేశ్వర్లు,మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజా సంఘాల భద్యులు పాల్గొన్నారు.

## అత్యాచారంచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి




**-భారత జాతీయ మహిళ సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించు కునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ డిమాండ్ చేశారు. పాల్వంచ సి ఆర్ భవన్ లో పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశానిలొ పద్మజ పాల్గొనే మాట్లాడుతూ శుక్రవారం కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆవేదన చెందారు ఆమె మాట్లాడుతూ అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆమె విమర్శించారు. మహిళలపైజరుగుతున్నా దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకురాలు చార్ప లక్ష్మి వజ్జా రాజేశ్వరి ఉప్పాల అనసూర్య మల్లూరి సత్యమ్మ వి సుశీలఏ జాన్సీ కుర్ససరోజ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ టెంపుల్ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,బహుళ అంతస్తులు నిర్మించారు. కానీ పార్కింగ్ స్థలం లేదు. వీటిపై దృష్టి సారించాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారన్న విమర్శ ఉంది. గణేష్ టెంపుల్ నుండి లోనికి వెళ్లాలంటే పరిస్థితి నరక ప్రాయంగా ఉంది. 12 ఫీట్ల లోనికి ఉండాల్సిన ఒక భవనం సెట్ బ్యాక్ లేకుండా మేనేజ్ చేశారట. ఆ మద్య హడావుడిగా రోడ్డు వెడల్పు కోసం కొన్ని ఇళ్ళు కూలగొట్టారు. ఒక భవనం యజమాని కోర్ట్ నుండి స్టే తెచ్చుకున్నారట... కొందరికి మినహాయింపు ఇచ్చారు. ఈ మార్గం లో చుట్టూ బ్యాంకులు, ఎప్పుడు రద్దీగా ఉండే గణేష్ టెంపుల్ ప్రాంతం నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతుంది. టెంపుల్ డౌన్ కు వెళ్ళే మార్గం ఇరుకుగా ఉండడం, రోడ్డు వెడల్పు చేయకపోవడం,మరో పక్క కరెంటు పోల్స్ రోడ్డు వెడల్పు చేసినా కూడా తొలగించకపోవడం,రోడ్డు గోతులుగా ఉ ండడం, బ్యాంకుల ముందు రెండు,మూడు లైన్ల పార్కింగ్ వల్ల నిత్యం ఇక్కడ ట్రాఫిక్ జాం అయి వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. మరొక ప్రముఖ వైద్యుడు ప్రహరీ గోడ నిర్మించి,దాని ఎదురుగా ఇసుక పోసి పెట్టడం బ్యాంకుల కస్టమర్ ల వాహనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం ఇవన్నీ ఈ మార్గం లో నిత్యకృత్యం. పోలీసులు సైతం సిబ్బంది కొరత వల్ల ఈ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ రోడ్డులోనే ఆసుపత్రులు కూడా ఉన్నాయి.. దిగువన రోడ్డు అసంపూర్తిగా నిర్మించారు. రోడ్డు గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎస్కార్ట్ లేకుండా ఈ రోడ్డులో బైక్ పై తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయి..

## నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్ గుప్త



**గజ్వేల్ ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన గట్టు కనకతార,కీర్తి శేషులు బాల నర్సయ్య కూతురు హారిక ( అఖిల) వివాహానికి కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ గుప్త ఆధ్వర్యంలో పూస్తే మట్టెలు, చీర అందజేశారు ఈ సందర్భంగా గోలి సంతోష్ గుప్త మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి కలుగుతుంది అని సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు ఉపయోగించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొడకండ్ల మాజీ ఎంపీటీసీ అరిగే అశోక్, కొడకండ్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిత్యాల భాస్కర్, కొడకండ్ల గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చందా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ నిధులు వెంటనే మంజూరు చేయాలని చైర్మన్ ని కలిసిన అంబేద్కర్ విద్యార్థి



**మంచిర్యాల్ ఆగస్ట్ 17 ( మన వార్త ప్రతి నిధి)** మంచిర్యాల జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ లో 2018 నుంచి ఆర్థిక సంవత్సర నుండి నేటి వరకు కూడా ఎస్సీ యువతి,యువతులకు వారి ఖాతాలో జమ కాకుంట ఉ ఒడటం మూలంగా నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్నాగరిగారి.ప్రీతిమ్ ని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు లింగంపల్లి భీమేశ్ కోరారు. ఈ సందర్భంగా భీమేశ్ మాట్లాడుతూ ఎస్సీ గ్రామాలకు నిధులు విడుదల చేసి రోడ్లు,త్రాగునీరు,కరెంట్,విద్య,వైద్యం కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చెయ్యాలని, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లకు నిధులు కేటాయించి శిథిలవ్యవస్థలో ఉన్న వసతి గృహాలకి మరమ్మత్తులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శనిగారపు స్వామి,కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోలపురి రవి,జిల్లా నాయకులు శ్రావణ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ జోలికి వస్తే సహించేది లేదు ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**–మాజీ మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీ చింపడం హేయమైనా చర్య**

**గజ్వేల్ ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయం పైకి వెళ్లి కాంగ్రెస్ నాయకులు హరీష్ రావు ఫ్లెక్సీ చింపడం హేయమైన చర్య అని, 6,గ్యారంటీలు పూర్తిగా అమలు చేయకుండా, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, హరీష్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, రైతులకు పూర్తిగా అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు వ్యతిరేకత మొదలైందని,ప్రభుత్వం పరిపాలన మీద దృష్టి పెట్టాలి కానీ ప్రతి పక్షాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పనిచేయడం తగదని అన్నారు, బిఆర్ఎస్ జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వైస్ చైర్మన్ జక్కియుద్దిన్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, గజ్వేల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండే మధు, తాజా మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుగా కనికరపు రాకేష్



**వేములవాడ ఆగస్టు 17 ( మన వార్త ప్రతినిది)** దెబ్బేటి ప్రవీణ్ వేములవాడ నగరానికి చెందిన కనికరపు రాకేష్ ను నియమించినట్లు సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు. శ్రీ చిలుక రమేష్ తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతు యువకులు మంచి శిక్షగా నైపుణ్యంతో అన్ని రంగాలలో ముందుకు తీసుక పోతామని అన్నారు.. పేద విద్యారులకు చదువు కోవడానికీ సహకారం అందించ గలమని ఆటలలో నైపుణ్యం ఉన్న వారికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇప్పించగలమని అన్నారు. కాగా అనుక్షణం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్న కనికరపు రాకేష్ సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతున్నారు.

## స్పందించిన ప్రభుత్వ విప్



**వేములవాడ ఆగస్టు 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన నడిగొట్ల రాజేష్,లావణ్య దంపతులు బాబు నిన్న సాయంత్రం ఆడుకుంటూ బిల్డింగ్ పై నుండి కిందపడంతో తల లో రెండు ఇనుప రాడ్ లు గుచ్చుకొని గాయాలపాలు కాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోన్లో వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు..కుంటుబానికి అండగా ఉంటాని తెలిపారు

## కలకత్తా డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనలో నిందితులను ఉరి తీయాలి ...



**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17 ( మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు బాధ్యులను ఉరి తీయాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా సంఘటన అత్యంత దారుణమని ఇప్పటివరకు బాధ్యులను గుర్తించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనతో ముడిపడిన వారిని వెంటనే ఉరి తీయాలన్నారు. వైద్యో నారాయణో హరి అని చెప్పుకునే భారత దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధాకరమన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేసి నిందితులను బహిరంగంగా ఉరితీయాలన్నారు..

## అంగన్వాడీ లకు ముఖ్యమంత్రి ఇచ్చిన 18 వేల వేతనం పెంపు హామీ అమలు చెయ్యాలి



**–అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సీతమహాలక్ష్మి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగష్టు 17( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి కు వస్తే అంగనవాడి టీచర్లకు వేతనం 18000 ఇస్తామన్న హామీ అమలు పరచాలని ఏఐటీయూసీ అనుబంధం అంగన్వాడీ టీచర్స్ %ం% హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సీతామాలక్ష్మి ప్రభుత్వం ను కోరినారు. శనివారం చంద్రగొండ ప్రాజెక్టు సమావేశం లో సీతా మహాలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీచర్లపై పని భారం మోపుతున్నారని ఐసిడిఎస్ పని కాకుండా విద్యాశాఖ కు చెందిన టీచర్ పని మోపు తున్నారు ఆమె అన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్వహణ ఐసిడి యస్ కు సంబంధం లేదు అని అన్నారు,అంగన్వాడి కార్యకర్త లను ఎంపిక గౌరవ వేతనం అందిస్తాం అన్న ప్రభుత్వం. ప్రస్తుతం అధికారులు అంగన్వాడీ కార్యకర్తతో మల్టీపర్పస్ పనులు అనగా ఎన్నిక డ్యూటీ బీయల్ఓ,పంచాయతీరాజ్, రెవిన్యూ శాఖ,హెల్త్. విద్యాశాఖ లకు చెందిన అదనపు పనులు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ నిర్వహణ చేయటంలో ప్రస్తుత సమయం సరిపోవటం లేదని యాపులు పేరుతో రికార్డ్స్ పేరుతో సమయం వృధా అవుతుందని అన్నారు అంగన్వాడీ టీచర్స్ పై పని భారం మోపవద్దని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య,జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ టీచర్లు హెల్పేర్ లకు నెల నెల వేతనం ఇవ్వడం లో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వేతనాలు పై బ్రతికే చిన్నపాటి ఉద్యోగస్తులకు ఇబ్బందులు వస్తున్నాయని తక్షణం పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు గ్యాస్ బిల్స్ ఆరోగ్య లక్ష్మి అందించాలని కోరినారు. నూతన సీడీపీఓ సలోమీకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా లలిత. ఉపాధ్యక్షురాలు విజయ. సరోజినీ. రమాదేవి. వినోద. సునీత. అరుణ. పాల్గొన్నారు.

## ప్రజ్వల్ అపరేషనుకు ఆర్థిక సాయం అందజేత



**వేములవాడ ఆగస్టు 17 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** మేముసైతం అంటూ ఆర్థికసాయం అందించిన దాతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులుఅరేపల్లి గ్రామానికి చెందిన నడిగొట్ల రాజేష్ కొడుకు ప్రజ్వల్ ప్రమాదవశత్తు బిల్డింగ్ రెండవ అంతస్తు పైనుండి కింద పడడంతో సలాకలు తలలో గ్రుచ్చుకోవడంతో హుటా హుటిన హైదరాబాద్ తరలించమని డాక్టర్లు సలహా ఇవ్వడంతో హైదరాబాద్ రెయిన్బో హాస్పిటల్ వారు ఆపరేషన్ కు దాదాపు 20లక్షలు ఖర్చు అవుతుందని తెలియజేయడంతో దిక్కు తోచనిస్థితిలో వున్న రాజేష్ మిత్రులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో ట్రస్టు వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా 24 గంటలు గడవక ముందే దాతలు మేము సైతం అంటూ మానవతా దృక్పథంతో స్పందించి దాదాపు 40వేల వరకు విరాళాల రూపంలో అందించడంతో ఇట్టి డబ్బులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అరెపల్లి వెళ్లి 40వేల రూపాయల చెక్కు ప్రజ్వల్ తాతగారైన నడిగొట్ల లింగయ్య కి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. అరెపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజ్వలుకు వచ్చిన కష్టం తమ కష్టంగా భావించి దాతలు విరాళాల రూపంలో అందించిన పెద్దమొత్తాన్ని శనివారం రోజున ఆరెపల్లి గ్రామానికి వచ్చి డబ్బులు అందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు, సాయం ప్రతి ఒక్కరికి అరెపల్లి గ్రామం తరపున ఋణపడి వుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, నంది సాయికుమార్, గొండ ప్రసాద్, పిన్నింటి హనుమాండ్లు, అరెపల్లి గ్రామప్రజలు గుండెకార్ల నరేష్, ఇటిక్యాల రాజు, మాంజెడి శ్రీనివాస్, ఇటిక్యాల వెంకటేష్, రంగయ్య, గుండెకార్ల లక్ష్మణ్, నడిగొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే కొత్త రికార్డు తెలంగాణ రైతుల రుణ మాఫీ



**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ ఆగస్టు 17 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రుణమాఫీ పైన బీఆర్ఎస్ పార్టీది అక్కసు మాత్రమే అని,రైతులను కావాలనే హరీష్ రావు ,కేటీఆర్ రెచ్చగొడుతున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని,ఆగస్ట్ 15లోగా రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేసి చూపించారని అన్నారు. రాష్ట్రంలోని మూడో విడత కింద 4,46,832 మంది రైతులకు రూ. 5644. 24 కోట్లరుణమాఫీ కార్యక్రమం అమలు చేసి రూ. 1. 50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ అవుతాన్నాయిని, ఆ రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారని, దీంతో రుణమాఫీలో కీలక ఘట్టం ముగియనుందన్నారు. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22. 37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతులను రోడ్లపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని,పదేళ్లలో కేసీఆర్ చేయలేని పని నెల రోజుల్లో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసారని అన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పంజాల నర్సింలు గౌడ్



**గజ్వేల్ ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఆగస్టు 15 లోపల రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తా అన్న మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పంజాల నర్సింలు గౌడ్ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పంజాల నర్సింలు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలు వారిగా నెరవేరుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 లోపు 2 లక్షల రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కి రైతులు అండగా ఉంటారని, రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు,రైతు రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న మాజీ మంత్రి హరీష్ రావు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,రేవంత్ రెడ్డి సారథ్యం లో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు

## స్థాన చలనం ఉంటేనే ఉద్యోగులకు కొత్త ఉత్తేజం వస్తుంది



**–మానకొండూర్ ఎమ్మెల్యే: కవ్వంపల్లి...**

**శంకరపట్నం,ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**స్థానచలనం ఉంటేనే ఉ ద్యోగులకు కొత్త ఉత్తేజం వస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో శనివారం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఉ ద్యోగులు చిత్తశుద్ధితో పని చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రూల్ ని అతిక్రమించి ఏం పని చేయకూడదని అధికారులకు సూచించారు. మీ చేతిలోనే మా రాజకీయ భవిష్యత్తు ఉందని గ్రామ కార్యదర్శుల సేవలను కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సాధారణమని బదిలీలను స్వాగతించాలన్నారు. అనంతరం ఇటీవల బదిలీ అయిన ఎంపిడిఓ నల్ల శ్రీవాణి, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సదాశివరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి, నాంపల్లి తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్థాన చలనం ఉంటేనే ఉద్యోగులకు కొత్త ఉత్తేజం వస్తుంది



**–మానకొండూర్ ఎమ్మెల్యే: కవ్వంపల్లి**

**శంకరపట్నం,ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

స్థానచలనం ఉంటేనే ఉద్యోగులకు కొత్త ఉత్తేజం వస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో శనివారం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రూల్ ని అతిక్రమించి ఏం పని చేయకూడదని అధికారులకు సూచించారు.మీ చేతిలోనే మా రాజకీయ భవిష్యత్తు ఉందని గ్రామ కార్యదర్శుల సేవలను కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సాధారణమని బదిలీలను స్వాగతించాలన్నారు.అనంతరం ఇటీవల బదిలీ అయిన ఎంపిడిఓ నల్ల శ్రీవాణి, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సదాశివరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి, నాంపల్లి తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి...



**–కమలాపూర్ ప్రభుత్వ వైద్యధికారిని డా. ప్రియాంక**

పశ్చిమబెంగాల్ లోని కోల్ కతా ఆర్ జి కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన ఘటనకు నిరసనగా కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని డాక్టర్ ప్రియాంక కోరారు. మాకు సరైన భద్రత కల్పించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ రాంబాబు, డాక్టర్లు విజిత, వరుణ్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, వీడియో గ్రాఫర్ శ్రీనివాస్,పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ అమృత, నర్సింగ్ ఆఫీసర్లు శాంత,సరిత, ప్రమీల,అనిత,సునీత, సుమిరా,సంపూర్ణ, ఫార్మసిస్ట్ సుశ్రిత, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, శానిటేషన్ సూపర్వైజర్ పవన్ కళ్యాణ్,కవిత,రమ,రిపిక,వనజ సుధాకర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు..



**–సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్.**

**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):**

రెండు లక్షల రుణమాఫీ పిఏసిఎస్ జమ్మికుంట లో 102 మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని రైతుకు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అందులో కొంతమంది రైతులకు ఈనెల 30 తారీకు వరకు మిగతా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల పైబడిన రుణం తీసుకున్న రైతులు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాగా మిగిలిన డబ్బులను సొసైటీకి చెల్లించి సహకరించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ పొందవచ్చని మీయొక్క ఖాతాలో గాని ఆధార్ కార్డులో గాని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే స్థానిక ఆవాది జమ్మికుంట రైతు వేదికలో ఏఈఓ అందుబాటులో ఉంటారు. కావున రుణమాఫీ కానీ రైతువేదిక వద్దకు వెళ్లి తమ యొక్క పొరపాట్లను సరి చేసుకోవాలని సంపత్ రైతులకు సూచన చేశారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో మానవహారం..




**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):**

కోలకత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో డాక్టర్లు ,ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. సేవ్ గర్ల్స్,సేవ్ ఉమెన్స్, సేవ్ డాక్టర్స్ అంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, డాక్టర్లు మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య హేమనీయ చర్య అని అన్నారు. భారత దేశం అంటేనే స్త్రీలను గౌరవించడం స్త్రీలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశంలోనే అత్యాచారాలు జరగడం చాలా బాధాకరం అని అన్నారు.స్త్రీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అదేవిధంగా వైద్యులకు రక్షణగా నూతన చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేష్ ,డాక్టర్ తిరుపతయ్య,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తిరుపతి రెడ్డి, ప్రతాప రెడ్డి, జయపల్ రెడ్డి,రఘుపతి రెడ్డి,డాక్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆసుపత్రులు బంద్ విజయవంతం..




**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):**

మానవత్వం మరిచి కొంతమంది మృగాళ్లు నిస్సహాయురాలైన జూనియర్ డాక్టర్ పై అత్యంత పాషవికంగా అత్యాచారం చేసి చంపిన ఘటనకు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తుంది. కలకత్తా లో డాక్టర్ మోమిత పై జరిగిన ఘటనకు వ్యతిరేకంగా ఐఎంఏ పిలుపుమేరకు దేశవ్యాప్త బంద్ లో వైద్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు అత్యవసర వైద్య సేవలు మినహా 24 గంటలు వైద్య సేవలను నిలిపివేశారు.

## కారు నుండి పొగలు..



**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):**

కారు నుండి పొగలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన జమ్మికుంట నుండి హుజూరాబాద్ వైపు వెళుతున్న కారు ఇంజన్ ఆయిల్ లీక్ అవ్వడంతో ఇంజన్ వేడికి ఒక్కసారిగా కారు నుండి భారీ పొగలు వచ్చి ఆ ప్రాంతం పొగతో నిండిపోయింది.కారులో ప్రయాణిస్తున్న వారు భయభ్రాంతులకు గురయ్యారు. కారు ఎక్కడ పేలిపోతుందని పరుగులు తీశారు. వాహనదారులు,ప్రజలు దూరం వెళ్లారు.కారు నుండి విపరీతమైన పొగలు రావడంతో కారు చుట్టూ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.కారులో ఉన్న ఆయిల్ అయిపోవడంతో పొగలు తగ్గడంతో ప్రజలు,వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిరసన..




**–కొవ్వొత్తులతో నివాళి...**

**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):** మానవత్వం మరిచి కొంతమంది మృగాళ్లు నిస్సహాయురాలైన జూనియర్ డాక్టర్ పై అత్యంత పాషవికంగా అత్యాచారం చేసి చంపిన ఘటనకు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తుంది. కలకత్తా లో డాక్టర్ మోమిత పై జరిగిన ఘటనకు వ్యతిరేకంగా ఐఎంఏ పిలుపుమేరకు దేశవ్యాప్త బంద్ లో వైద్యులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ%శ్% జమ్మికుంటలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు 24 గంటలు వైద్య సేవలను నిలిపివేశారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మృతి చెందిన వైద్య విద్యార్థి చిత్ర పటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పించి,నిరసన తెలిపారు. వైద్య సిబ్బందిపై తరచూ దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజాసేవలో వైద్యవృత్తిని దైవంగా భావించే తమపై అఘాయిత్యాలు సరైనవి కావని వారు అసహనం వ్యక్తం చేశారు. లేడీ డాక్టర్లు, మహిళ వైద్య సిబ్బందికి ప్రత్యేక వసతులు కల్పించాలని వారు కోరారు.అత్యవసర సేవలు మినహా 24 గంటల పాటు ఓపి సేవలను నిలిపివేశామని డాక్టర్లు తెలిపారు. ఆసుపత్రులు, వైద్య సిబ్బందిపై దాడులు జరగకుండా కఠిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు.వైద్య విద్యార్థి పై దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత,డాక్టర్ సూకీర్తి, సూపర్ సీనియర్ సిస్టర్ స్వరూప రాణి,సీనియర్ సిస్టర్ మంగళ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉలిక్కి పడ్డ హుజురాబాద్, కరీంనగర్ రాజకీయం..



**– కదిలిన అధికార యంత్రాంగం.**

**– సరి కొత్త రాజకీయాలకు నాంది పలికిన సబ్బని వెంకట్**

**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ రాజకీయాల్లో, ప్రజలలో వ్యక్తిగతంగా సబ్బని వెంకట్, ఇమేజ్ రోజు రోజుకూ పెరుగుతూ పోతుంది. ఇందుకు కారణం ఆయన ప్రజా సమస్యల మీద ముందు చూపుతో స్పందించే తీరు తో పాటు విభిన్నమైన నాయకత్వ శైలి కలిగి ఉండటమే. స్థానిక సమస్యల పట్ల పరిష్కరించే ఆలోచన, వ్యక్తిత్వంతో పాటు ఒక విజన్ కలిగిన వ్యక్తిగా, నాయకుడిగా వెంకట్ ను జనం గుర్తిస్తున్నారు. ప్రజలకు మంచి జరిగితే చాలు , వ్యక్తిగత ప్రభావం కోరుకుని నాయకులు చాలా అరుదు. ఆ కోవకు చెందిన వారిలో వెంకట్ ప్రథముడు.హుజురాబాద్ లో ఎవరికీ ఏ ఆపద వచ్చిన అందరి కంటే ముందు స్పందిస్తున్నారు. ఆయన హుజురాబాద్ లో అడుగు పెట్టాడంటే మళ్లీ ఏ రాజకీయ అలజడి రేగుతుందేమో అని నాయకులు ఉలిక్కి పడుతున్నారు.ప్రజలు ఒకింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హుజురాబాద్ పండ్ల మార్కెట్ అగ్నిప్రమాద విషయంలో వెంకట్ స్పందించిన తీరు , సాయం ప్రకటించడం , చెప్పిన సమయానికి అమలు చేయడం , నేటి సమాజంలో సబ్బని కి మాత్రమే సాధ్యమైన అసాధారణమైన విషయం. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు చాలా మంది ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఆయన ఇంటి దగ్గర జనజాతరలా తరలి వెళ్లడం. వారందరి సమస్యలు ఓపిగ్గా విని పరిష్కరించడం , మాట ఇవ్వడం చూసి జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనలతో నియోజకవర్గ ప్రజలలో, రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలలో , తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 4 రోజుల క్రితం హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రు లలో వైద్యుల కొరత, సదుపాయాలు కల్పించకపోవడం, అధికారుల తీవ్ర అలసత్వం పైన సబ్బని వెంకట్ స్పందించిన వెంటనే అధికారులు నలుగురు వైద్యులను, కొన్ని పడకలను కేటాయించారు. ఇదంతా వెంకట్ స్పందించడం వల్లే జరిగింది , కానీ ఈ పనిని రాజకీయ నాయకులు వారి ఖాతాలో వేసుకునే కుటిల రాజకీయం చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలంతా చర్చించుకుంటున్నారు. రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడి , హుజూరాబాద్ లో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి 8 నెలలు అయ్యింది, గత 8 నెలలుగా స్పందించని వారు సబ్బని వెంకట్ సామజిక మాధ్యమాల ద్వారా సమస్యను వైరల్ చేయగానే , పాత్రికేయలు కూడా వార్త ప్రచురించగానే వెంటనే స్థానిక ఎమ్మెల్యే , అధికారపార్టీ ఇన్ చార్జి "మేము చేసాము అంటే మేము చేసాం" అని పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. ఎలక్షన్ సమయంలో చేయవల్సిన రాజకీయం ఇప్పుడు చేయకుండా, ప్రస్తుతం సబ్బని వెంకట్ మాదిరి ప్రజా సమస్యల పైన దృష్టి పెడితే బాగుంటుంది అని పలువురు ప్రజలు , సామజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నియోజకవర్గ సమస్యల పైన జిల్లా కలెక్టర్, మెడికల్ ఆఫీసర్ స్పందన పట్ల సబ్బని వెంకట్ హర్షం వ్యక్తం చేసారు. కానీ 100 పడకల ఆసుపత్రికి 4 గురు డాక్టర్లను కేటాయిస్తే ఎలా?,వారితో పాటు ఒక గుండె వైద్య నిపుణుడిని కనీసం జమ్మికుంట , హుజురాబాద్ ఏదో ఒక ఆసుపత్రు లలో కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. ఇటీవల ప్రముఖ న్యాయవాది శ్యామ్ సుందర్ గుండెపోటుతో మృతిచెందడం తీవ్రంగా కలచివేసింది అని, అందుకే తాను వాయిస్ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది అని వెంకట్ తెలిపారు. సరైన సమయంలో హాస్పిటల్ వెళ్లినా , కార్డియాలిజిస్టు అందుబాటులో లేకపోవడం వల్లే శ్యామ్ మరణించారని, కావున ఇలాంటి ఘటన వేరే వారికి పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నట్లు సబ్బని వెంకట్ తెలిపారు.

## హాసన్ పర్తి నూతన సి ఐ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు..



**హాసన్ పర్తి ఆగస్టు17(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హాసన్ పర్తి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సిఐ చేరాలు గారికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు హాసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి,మహిళా మండల అధ్యక్షురాలు జోరుక పూల. మడిపల్లి మాజీ సర్పంచ్ విజయ్. కాంటెస్ట్ జెడ్పిటిసి రేణిగుంట్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ బాల్సకూరి శ్రీనివాస్, 65 డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షులు పోలేపాక అశోక్, కోతపాక రాజు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అన్వర్, వట్టే బుచ్చిరెడ్డి, కాంటెస్ట్ సర్పంచ్ చందరాజు సంతోష్, గట్ల సాంబయ్య నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ లోపే వేతనాలు ఇవ్వాలని





**–సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిరసన**

**–సెప్టెంబర్ 6 నుండి సమ్మె కైనా సిద్ధమని సీఐటీయూ పిలుపు**

**హసన్ పర్తి ఆగస్టు17(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** వరంగల్ హనుమకొండ గ్రేటర్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, మలేరియా కార్మికులు, హార్టికల్చర్ కార్మికులకు ప్రతి నెల ఐదవ తేదీ లోపే వేతనాలు ఇవ్వాలని, ఈరోజు ఆగస్టు 17న సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నాలకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా హసన్పర్తి లోని 66వ డివిజన్లో, 55వ డివిజన్లో, నిరసన ధర్నాలు నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా పుల్ల అశోక్ , మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇతర విభాగాల కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, ఇవ్వాల్సిన పనిముట్లు, పరికరాలు యూనిఫామ్ లు చీపుర్లు రైన్ కోట్సు, సక్రమంగా ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అనేక కష్టనష్టాల కోర్చుకొని, ఎండకి ఎండుతూ చలికి, చలి వానకి వణుకుతూ పనులు చేస్తా ఉంటే వారి పైన అధికారులు వేధింపులు,చీదరింపులు,బెదిరింపులు చేస్తున్నారని విమర్శించారు.మున్సిపల్ కార్మికులపై పనిభారాలు వేయకుండా, వేధింపులు ఆపాలని, ప్రతినెలా ఐదో తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని లేనట్లయితే, సెప్టెంబరు 6 నుండి సమ్మె కైనా సిద్ధమని పుల్ల అశోక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ మండల అధ్యక్షులు రేణికుంట్ల సురేష్ , కార్యదర్శి నాగరాజు, శ్రామిక మహిళ నాయకురాలు శ్రీలత, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పరిరక్షించండి




**–మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, భాస్కర్ రెడ్డి...**
**–చర్యలు తీసుకుంటామన్న తహసీల్దార్ రాధ...**

**అమీన్‌పూర్ , ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ భూములను కాపాడాలని అమీన్‌పూర్ మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, పటోళ్ల భాస్కర్ రెడ్డి తహసీల్దార్ రాధకు వినతిపత్రం అందజేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 783, 767 నంబర్లలో ప్రభుత్వ భూమిలో సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని కోరారు. బీరంగూడలో శంభునిగుడి స్థలం సర్వే నంబరు 783లో 20 గుంటలు, 767లోని 3 గుంటల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ రాధ ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీనిచ్చారు. ఆక్రమణలకు పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు. ప్రభుత్వ భూములపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు.

# సీతంపేట గ్రామంలో ప్లై వుడ్ షాపును

## ప్రారంభించిన బండి రజినికుమార్...



**హసన్ పర్తి ఆగస్టు 17(మనవార్త ప్రతినిధికోడెపాకశ్రీకాంత్):**సీతంపేట గ్రామానికి చెందిన కృష్ణా. రాజేష్ ప్లైవుడ్ షాపును ప్రారంభించిన హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఎదగాలని కోరాడు ఈ కార్యక్రమం లో మల్లారెడ్డిపల్లి పిఎ సీస్సి సోసైటీ చైర్మన్ జక్క రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చేరాలు,విశం సురేందర్, మాజీ సర్పంచ్ శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# ఓనం సందర్భంగా మాల వేసుకున్న స్వాములకు భిక్ష

## కార్యక్రమానికి దాతల విశేష స్పందన...



**జమ్మికుంట,ఆగస్టు17(మనవార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఓనం సందర్భంగా మాల వేసుకున్న స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అన్నప్రసాద దాతలు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం తరఫున కోరుకుంటున్నాం అన్నారు. అనంతరం దాతలకు శాలువా కప్పి వారిని స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్పై ఆపరేషన్తో ఆకట్టుకున్న గోట్ ట్రైలర్...




కోలీవుడ్ స్టార్ విజయ్‌కు టాలీవుడ్‌లోనూ స్పెషల్ ఇమేజ్ ఉంది. వెంకట్ ప్రభు దర్శకత్వంలో విజయ్ నటించిన 'ద గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (గోట్) చిత్రం సెప్టెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో తండ్రీ కొడుకులుగా రెండు వేరియేషన్స్‌లో కనిపించి మెస్మరైజ్ చేశాడు విజయ్. 'ఇదొక కొత్త అసైన్‌మెంట్. మిమ్మల్ని లీడ్ చేయబోయేది ఒక కొత్త లీడర్. 68 సక్సెస్‌ఫుల్ ఇంటర్నేషనల్ స్పై ఆపరేషన్స్' అంటూ విజయ్ పాత్రను గురించి నటుడు ప్రశాంత్ పవర్‌ఫుల్‌గా పరిచయం చేయడం ఇంటరెస్టింగ్‌గా ఉంది. యాక్షన్ మోడ్‌తో పాటు తనలోని కామెడీ యాంగిల్‌తోనూ విజయ్ ఆకట్టుకున్నాడు. మీనాక్షి చౌదరి, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్స్‌గా నటించగా, జయరామ్, ప్రభుదేవా, స్నేహ, లైలా ముఖ్య పాత్రల్లో కనిపించారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించాడు. అర్చన కల్పతి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ తెలుగులో విడుదల చేస్తోంది.

# జూనియర్ డాక్టర్ ఘటన క్రూరులను కఠినంగా శిక్షించాలి



**–మహిళా సమాఖ్య నేత నేదునూరి జ్యోతి ...**

**హన్మకొండ ఆగస్టు 17(మనవార్త ప్రతినిధికోడెపాకశ్రీకాంత్):** కలకత్తాలోని ఆర్ జి ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఇటీవల పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ని అతి క్రూరంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ పట్టణంలో భారత జాతీయ మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమ అధ్యక్షతన కాళోజి విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో మహిళలకు భద్రత కరువైందని పాలకులపై ధ్వజమెత్తారు ప్రభుత్వ మెడికల్ కాలేజీలోనే వైద్య విద్యను ఆర్జించే వైద్య విద్యార్థికి రక్షణ లేదంటే బయట సమాజంలో ఎలా ఉంటుందో ఈ ఘటన తెలియజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలపై రాజ్య హింస కొనసాగించే పాలకులు మహిళలపై అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న నేరస్తుల్ని పూలదండలు వేసి ఊరేగించే దుర్మార్గమైన చర్యలు చేస్తున్న పాలకుల్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. వెంటనే వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగుల్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన,మమత,అనిత, వీరలక్ష్మి, భూక్య స్వరూప, కనక లక్ష్మి, గట్టమ్మ, సుజాత, మంద రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనలో నిందితులను ఉరి తీయాలి




–సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి**కొత్తగూడెం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు బాధ్యులను ఉరి తీయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్యడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా సంఘటన అత్యంత దారుణమని ఇప్పటివరకు బాధ్యులను గుర్తించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనతో ముడిపడిన వారిని వెంటనే ఉరి తీయాలన్నారు. వైద్యో నారాయణో హరి అని చెప్పుకునే భారత దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధాకరమన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేసి నిందితులను బహిరంగంగా ఉరితీయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈర్ల రమేష్ కులుసో ధర్మ బచ్చలకూరి శ్రీను గన్నమల భాస్కర్ సిపిఎం సీనియర్ నాయకుడు వీర్ల సత్యం మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి అండగా ప్రవేట్ టీచర్స్ అసోసియేషన్



**జమ్మికుంట,ఆగస్టు17(మనవార్త ప్రతినిధి** జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బొద్దుల శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బస్సు ఢీకొని మృతి చెందగా వారి కుటుంబానికి జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అండగా నిలిచి 47వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు...ఈ సందర్భంగా జమ్మికుంట టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ బొద్దుల శ్రీనివాస్ మృతి ప్రైవేట్ టీచర్స్ అందరికి దిగ్భ్రాంతి కలిగించిందని వారు లేని లోటు ఆ కుటుంబానికి తీర్చలేనిదని అన్నారు.. వృత్తి రీత్యా బొద్దుల శ్రీనివాస్ వారి సతీమణి అనూష కూడా ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని వారికి ప్రైవేట్ టీచర్స్ అండగా ఉన్నామని తెలుపుటకు తమ వంతుగా 47వేల రూపాయలు పోస్ట్ ఆఫీసు లో వారి కూతురు పేరుమీద ఫిక్స్ చేశామని తెలిపారు....గతంలో కూడా ప్రైవేట్ టీచర్ మృతిచెందితే జమ్మికుంట ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం అందించామని ఇలాంటి సంఘటనలు జరగడం నిజంగా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె రామిరెడ్డి, ఉపాధ్యక్షులు స్వర్ణలత, సభ్యులు అంజిబాబు,సదయ్య, రఘుపతి, జి రామ్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు..

# బంగారు రంగు చీర, నగలతో మెరుస్తోంది నిధి...




పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'హరి హర వీర మల్లు'. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు.నిధి అగర్వాల్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. బంగారు రంగు చీర, నగలతో మెరుస్తోంది నిధి. ఇందులో ఆమె పంచమి అనే పాత్రలో నటిస్తోంది.రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని క్రిష్ కొంత చిత్రీకరించగా.. కొద్ది రోజుల క్రితం జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నాడు. కొంత విరామం తర్వాత ఆగస్టు 14 నుంచి రెగ్యులర్ షూటింగ్ తిరిగి ప్రారంభించారు. యాక్షన్ డైరెక్టర్ స్టంట్ సిల్వ పర్యవేక్షణలో యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్ కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు.